క్లుప్తంగా

ముమ్మరంగా చెరుకు క్రషింగ్

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డి గాయత్రి షుగర్స్ ఫ్యాక్టరీలో చెరుకు క్రషింగ్ ముమ్మరంగా సాగుతుంది. శనివారం నాటికి 3లక్షల 22వేల 940 మెట్రిక్ టన్నుల క్రషింగ్ జరిగినట్లు ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావ్ తెలిపారు.

గృహలక్ష్మి లబ్ధిదారుల సంబురాలు



భిక్కనూరు : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గృహజ్యోతి లబ్ధిదారులు ఆదివారం సంబురాలు జరుపుకొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం విద్యుత్ బిల్లును మాఫీ చేసిందని కాంగ్రెస్ నేతలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో నేతలు నరేష్, ప్రవీన్, బాబు జీవన్, నర్సింలు రవీందర్ అన్నారు.

నిరుద్యోగులకు అండగా ప్రభుత్వం



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు మద్దెల బాగయ్య అన్నారు. మండల కేంద్రానికి చెందిన నాయిని గోపాల్ అనే యువకుడు గురుకుల ఫలితాల్లో పీజీటీకి ఎంపిక కావడంతో సన్మానం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 11 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను కూడా భర్తీ చేయడానికి నోటిఫికేషన్‌ను విడుదల చేసిందన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు బొంబాయి మల్లయ్య, మర్కంటి దాకయ్య, నాయిని నడిపి గంగయ్య తదితరులున్నారు.

సభను విజయవంతం చేయాలి




తాడ్వాయి(ఎల్లారెడ్డి) : ఈనెల 5న సంగారెడ్డిలో జరిగే ప్రధాని మోదీ సభను సక్సెస్ చేయాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ లింగారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అలాగే జహీరాబాద్ పార్లమెంటరీ బోర్డు బీబీ పాటిల్‌ను అభ్యర్థిగా ప్రకటించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రవీందర్ రావు, మహరాజుల మురళి, మండలాధ్యక్షుడు వెంకట రావు తదితరులున్నారు.

బీబీ పాటిల్‌ను ఓడిస్తాం

నిజాంసాగర్(జుక్కల్) : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎంపీ బీబీ పాటిల్‌ను చిత్తుగా ఓడిస్తామని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాల్‌సాయిలు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా బీబీ పాటిల్‌ను రెండు సార్లు గెలిపించిన ఒరిగిందేమీ లేదన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ గడ్డపై ఈసారి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందన్నారు.

మురికినీటిలో భగీరథ గేట్‌వాల్వ్



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రం శివారులోని 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న మిషన్‌భగీరథ పైప్‌లైన్ గేట్ వాల్వ్ పూర్తిగా మురికి నీటిలో కూరుకుపోయింది. దీంతో గ్రామాల్లో ఉన్న రక్షిత మంచినీటి ట్యాంక్‌లకు మురికి నీరు సరఫరా అవుతోంది. తరచూ లీకేజీలు కావడం పరిపాటిగా మారిందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.







బాన్సువాడలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గంగాధర్, భిక్కనూరులో ఎంపీవో ప్రవీణ్,

పల్స్‌పోలియోకు చక్కని స్పందన



నిజాంసాగర్ మండలంలోని ఆరేడ్‌లో చిన్నారికి చుక్కల మందు వేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

జిల్లాలో పల్స్‌పోలియో కార్యక్రమం ఆదివారం విజయవంతమైంది. వైద్యసిబ్బంది ఆయా ప్రాంతాల్లో శిబిరాలు ఏర్పాటు చేసి చిన్నారులకు పోలియోచుక్కలు వేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



రామారెడ్డిలో..



దోంగ్లీలో..



దోమకొండలో..



నిజాంసాగర్‌లోని అచ్చంపేటలో..



కామారెడ్డి పట్టణంలో..



లింగాపూర్‌లో..



భిక్కనూరులో..



తిప్పారంలో..



సంగం గ్రామంలో..



నాగిరెడ్డిపేటలో..



లింగంపేటలో..



పెద్దకొడప్‌గల్‌లో..



మత్తమాలలో..



తలమడ్లలో..

సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



ఆరేడ్‌లో గృహజ్యోతి జీరో బిల్లును అందజేస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు


- ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం
- జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

నిజాంసాగర్(జుక్కల్) : బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి పనులకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. ఆదివారం మండలంలోని ఆరేడ్ గ్రామంలో గృహ జ్యోతి పథకం అమలు కార్యక్రమానికి ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు శ్రీకారం చుట్టారు. వంద రోజుల్లో మిగితా గ్యారంటీ పథకాలు అమలు చేస్తానని చెప్పిన మాట ప్రకారంగా రెండు గ్యారంటీ పథకాలు అమలు పర్చామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలువదని ఎన్నికల తర్వాత బీఆర్‌ఎస్ దుకాణం బంద్ అవుతుందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీగా ఉన్న బీబీ పాటిల్ బీజేపీలో చేరినా ప్రజలు ఆయన ఓట్లు వేసే ప్రసక్తి ఉండదన్నారు. ఎంపీ బీబీ పాటిల్‌కు ఓటమి ఖాయమని, జహీరాబాద్ పార్లమెంట్ గడ్డపైన హస్తం జెండా ఎగురవేస్తామన్నారు. అనంతరం చిన్న ఆరేపల్లిలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జయప్రదీప్, మల్లికార్జున్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ట్రాన్స్‌కో డీఈ కామేశ్వరరావు, ఏఈ లక్ష్మణ్ ఉన్నారు.

అభివృద్ధి పథంలో సోమేశ్వరాలయం

- రూ.60 లక్షలతో నూతన హంగులు

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : నస్రుల్లాబాద్ మండలంలోని దుర్కి గ్రామంలో సోమలింగాల ఆలయం రంగులు, నూతన ప్రాకారాల నిర్మాణంతో అభివృద్ధి చెందుతోంది. మాజీ స్పీకర్, ప్రస్తుత బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి రూ. 1 కోటి నిధులు కేటాయించినట్లు పలు మార్లు సమావేశాల్లో తెలిపారు. కాని మంజూరైన నిధులు అందకపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు తమ సొంత నిధులతో రూ. 60 లక్షల వరకు ఖర్చు చేసి నూతనంగా అభివృద్ధి చేస్తున్నారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆలయం నిర్మాణం జరగడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చే స్తున్నారు. సోమలింగేశ్వర ఆలయం దక్షిణ కాశీగా విరాజిల్లనుందని ఈ ఆలయం స్వయంభు లింగం నెలకొని ఉన్నందున శివరాత్రి వరకు పనులు పూర్తి కావచ్చని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



సోమేశ్వరాలయంలోని స్వయంభూ శివలింగం

వృథాగా యూత్ ట్రైనింగ్ సెంటర్ భవనం

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండల కేంద్రంలో రూ.4.50కోట్లతో నిర్మించిన గిరిజన యూత్ ట్రె నింగ్ సెంటర్ భవనం నిరుపయోగంగా మారింది. లక్షలు వెచ్చించి నిర్మించిన భవనం ప్రజలను వెక్కిరిస్తుంది. ప్రభుత్వం భవనాన్ని అపోలో ఆస్ప త్రి వారికి అప్పగించినప్పటికీ అందులో యువతకు ఎటువంటి శిక్షణలు జరగకపోవడం విడ్డూరం అధికారులు స్పందించి కోట్లు వెచ్చించి నిర్మించిన భవనం యువతకు శిక్షణ అందించడానికి ఉపయోగించాలని ప్రజలు కోరుతున్నారు.



ట్రైనింగ్ సెంటర్ భవనం

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు



గాంధారి(ఎల్లారెడ్డి):మండలంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పార్టీని వీడీ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. తాజాగ ముదెల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ఇంద్రగౌడ్‌తో పాటు గౌడ సంఘం సభ్యులు ఆదివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోమన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బీబీ పాటిల్‌ను స్వాగతిస్తున్నాం



లింగంపేట(ఎల్లారెడ్డి): బీజేపీలో చేరిన బీఆర్‌ఎస్ జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్‌ను స్వాగతిస్తున్నట్లు లింగంపేట మండల అధ్యక్షుడు దత్తురాం వెల్లడించారు. ఆదివారం ఆయన లింగంపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. ప్రధాని మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్శితులై బీబీ పాటిల్ బీజేపీలో చేరినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 5వ తేదీన సంగారెడ్డిలో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభకు లింగంపేట నుంచి 300 మందిని తరలిస్తున్నట్లు తెలిపారు. జిల్లా, మండల నాయకులు మహరాజుల మురళి, రాంచందర్, బొల్లారం సాయిలు, బాలయ్య, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

తాడ్వాయి (ఎల్లారెడ్డి) : మండలంలోని కృష్ణాజీవాడి గ్రామంలో ఆదివారం ప్రజా ప్రతినిధులు నాయకులు సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ శాంతాబాయి మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులకు రూ. 5 లక్షలు ఎమ్మెల్యే మదన్ మోహన్ మంజూరు చేయించారన్నారు. నాయకులు శౌకత్ అలి,శ్యాంరావు ,జంగం రాజు,సంతోష్ భూషణం, రాజిరెడ్డి గంగారెడ్డి, దత్తారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పెంపు

బాన్సువాడ రూరల్ : తెలంగాణ మోడల్ స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో పూర్తి సీట్లతోపాటు 10 వ తరగతి వరకు మిగులు సీట్ల భర్తీకి నిర్వహించే అర్హత పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి గడువును ఈనెల 11 వరకు పెంచినట్లు కొత్తాబాది పాఠశాల ప్రిన్సిపల్ ఫకీరయ్య తెలిపారు. ఆసక్తి, అర్హత కల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న వారికి అర్హత పరీక్షలో వచ్చిన మార్కులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయిస్తామన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత



దోమకొండ : కామారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కురుమసంఘం భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కులాలు మతాలకు అతీతంగా అభివృద్ధి జరగాలన్నదే తన కోరికన్నారు. పార్టీలకు సైతం అతీతంగా అభివృద్ధి జరగాలని, దానికి అనుగుణంగా ప్రజల మంచి కోసం నిజాయితీగా అధికారులు పనిచేయడానికి తాను కృషి చేస్తానన్నారు. గోసంగి సంఘం అమ్మవారికి గుడిలో కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చింతల రాజేష్, పార్టీ నాయకులు భూపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మద్దూరి కల్పన, పార్టీ మండల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ



భిక్కనూరు : మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో బాధిత కుటుంబాన్ని కుటుంబాన్ని మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్దన్ ఆదివారం పరామర్శించారు. గత నెల 27న పెద్దమల్లారెడ్డిలో పెళ్లి కావట్లేదనే ఆవేదనతో కోడూరి శ్రీకాంత్‌గౌడ్ ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. ఈ విషయం తెలుసుకున్న గంప గోవర్దన్ గ్రామానికి వచ్చి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ గుడిసె యాదగిరి విండో చైర్మన్ రాజాగౌడ్, ఎంపీటీసీ సభ్యుడు సాయగౌడ్, నేతలు శ్రీనివాస్, రాజలింగం, సురేష్ తదితరులున్నారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

రాజంపేట : మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో సోమవారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు మండల తహసీల్దార్ అనిల్‌కుమార్ తెలిపారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

మాచారెడ్డి : కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నౌసిలాల్ అన్నారు. రూ.500లకు సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాల అమలుపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం మాచారెడ్డిలో సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి షబ్బీర్ అలీల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. నాయకులు శ్యాం సుందర్‌రెడ్డి, బన్సిలాల్, రాజిరెడ్డి, శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షుడిగా మైపాల్

భిక్కనూరు : జిల్లా జాతీయ మానవ హక్కుల కమిటీ అధ్యక్షుడిగా భిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన మర్రి మైపాల్‌ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు బద్దిపడగ శ్రీనివాస రెడ్డి ఆదివారం నియామకపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా మైపాల్ మాట్లాడుతూ మానవ హక్కుల ఉల్లంఘనను తీవ్రంగా ఖండిస్తామని పేర్కొన్నారు.



మర్రి మైపాల్

ఆధ్యాత్మికం

రేపు కృష్ణానందస్వామి జన్మదినం

కామారెడ్డి అర్బన్ : శ్రీరామకోటి జపలిఖిత ప్రచారకులు, స్థానిక కృష్ణానంద ఆశ్రమ వరయోగి కృష్ణానందస్వామి 78వ జన్మదినం ఈనెల 5న టేక్రియాల్ బైపాస్ వద్ద ఆశ్రమంలో మంగళవారం నిర్వహించనున్నట్లు ప్రతినిధి ప్రదీప్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జన్మదిన వేడుకల్లో శారదాపీఠం స్వామి సచ్చిదానంద, మనోహరాబాద్ శబరిమాత ఆశ్రమం స్వామి శివనంద భారతి, నిర్మలానంద, సహజనంద, శ్రీనివాస్ స్వామి తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు.

విశ్వనాథేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాలు

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి విద్యానగర్‌లోని శ్రీవిశ్వనాథేశ్వరస్వామి ఆలయ 4వ వార్షికోత్సవం, మహా శివరాత్రి పర్వదిన ఉత్సవాలు ఈనెల 6, 7, 8 తేదీల్లో బుధవారం నుంచి శుక్రవారం వరకు మూడు రోజులు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు శంకర్‌గౌడ్, మంగళరపు మోహన్, ప్రతినిధులు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మయ్య తెలిపారు. స్వామివారి కల్యాణోత్సవం, అన్నదానం, అభిషేక విశేష పూజలు ఉంటాయన్నారు.

సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం నిర్మించి 9 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆలయ కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆలయ వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఆలయంలో వేదపండితులు, బ్రాహ్మణులచే హోమం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మద్నూర్‌లోని అన్ని వ్యాపార సముదాయాలు, పాఠశాలలు స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు ఉత్సవంలో పాల్గొన్నాయి. అన్నదానం నిర్వహించారు. ఆలయ ఆవరణలో జాతర వెలిసింది.